


అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..



WANTED

రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త

దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను

జర్నలిస్ట్ వార్త JV NEWS

ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103



సంపుటి - 2 సంచిక -115 మంగళవారం 15 జులై 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -5 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Disitrcts




# రేషన్ కార్డు పేదవాడి ఆకలి తీర్చే ఆయుధం

## నల్లగొండ జిల్లా తిరుమలగిరిలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి

- పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు
- పేదలకు సన్నబియ్యం ఊసే ఎత్తలే
- కొత్తగా 3. 58 లక్షల రేషన్ కార్డుల పంపిణీ
- కొత్త రేషన్ కార్డుల ద్వారా 11.3 లక్షల మందికి లబ్ధి
- బీఆర్ఎస్ హయాంలో బెల్ట్ షాపులకే ప్రాధాన్యం
- రైతులకు రుణమాఫీ...బోనస్ ఇచ్చిన ఘనత మాది
- కెసిఆర్ కట్టిన కాళేశ్వరం..కూలేశ్వరంగా మారింది
- ఇందుకు వారిని అక్కడే ఉరితీసినా నష్టం లేదు
- నల్లగొండ జిల్లా తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణీ

బిఆర్ఎస్ తీరుపై ఘాటు విమర్శలు చేసిన సిఎం రేవంత్

నల్గొండ, **జూలై14(జర్నలిస్ట్ వార్త):** బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వ లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. పేదవాడికి సన్న బియ్యం ఇచ్చి.. గుక్కెడు ముద్ద పెట్టాలని ఆలోచన సైతం గత ప్రభుత్వంలోని పెద్దలు చేయలేదని మండిపడ్డారు. మిగతాది 2లో...





# జలవివాదంపై కేంద్రం చొరవ

- ఇరు రాష్ట్రాల సిఎంలతో 16న పాటిల్ భేటీ
- చంద్రబాబు,రేవంత్ రెడ్డిలకు ఆహ్వానం
- నేడు ఢిల్లీ వెళ్లనున్న ఎపి సిఎం చంద్రబాబు

న్యూఢిల్లీ/అమరావతి,**జూలై14(జర్నలిస్ట్ వార్త):** ఇరు తెలుగు రాష్ట్రాల మధ్య ఉన్న జల వివాదంపై చర్చకు తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీకి కేంద్రం ఏర్పాట్లు చేసింది. ఈ నెల 16న ఢిల్లీలో కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్ నేతృత్వంలో ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సమావేశం కావాలని కేంద్రం కోరింది. ఈ మేరకు వీరిద్దరిని ఆహ్వానిస్తూ కేంద్ర జల్‌శక్తి శాఖ సర్క్యులర్ విడుదల చేసింది. ఈ భేటీకి హాజరయ్యేందుకు ఇద్దరు సీఎంలకు వీలవుతుందో లేదో తెలపాలని పేర్కొంది. మరోవైపు కృష్ణా, గోదావరి వాటాల సాధనకు కేంద్రంపై ఒత్తిడి తేవాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. కృష్ణాపై రాష్ట్రంలోని ప్రాజెక్టులకు క్లియరెన్స్ ఇవ్వాలని, నీటి కేటాయింపులు, ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయాలని కేంద్రాన్ని సీఎం కోరనున్నారు. మిగతాది 2లో...

# సాక్ష్యంగా ఫోన్ రికార్డింగులు

- భార్య ఫోన్ సీక్రెట్ రికార్డింగ్.. సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- భార్య నుండి విడాకులు కోరిన బఠిండాకు చెందిన వ్యక్తి
- రికార్డింగులు సాక్ష్యంగా పరిగణించవచ్చని తెలిపిన సుప్రీం
- నిఘా పెట్టే పరిస్థితి వచ్చిందంటే వైవాహిక బంధం ఎంతగా

బీటలు వారిందోనన్న సుప్రీంకోర్టు

2లో



# మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలి

-డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు

రాజకీయాలకతీతంగా పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

6,632 కోట్లు ఖర్చు చేసి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

మధిర నియోజకవర్గంలోని 4590 స్వయం సహాయక సంఘాల సభ్యులకు 5 కోట్ల 93 లక్షల వడ్డీ లేని రుణాల చెక్కులు

**మధిర/జూలై14(జర్నలిస్ట్ వార్త):**
మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు సోమవారం చింతకానిలో పర్యటించి రాష్ట్ర సెర్ప్ సిఈఓ డి. దివ్య, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి మధిర నియోజకవర్గం స్థాయి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని వడ్డీ లేని రుణాల చెక్కులు, లోన్ భీమా, ప్రమాద భీమా చెక్కులు, చింతకాని మండలానికి చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ





చేసారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రజల అవసరాలు తీర్చడం కోసం ప్రభుత్వం రెండు కీలక నిర్ణయాలు తీసుకుందని, ఇండ్లు లేని నిరుపేదలు ఉండటానికి వీలు లేదని, ప్రభుత్వ సహకారంతో ప్రతి పేదవాడికి ఇండ్లు ఉండాలని ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం చేపట్టిందని అన్నారు. గత పాలకుల హయాంలో ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు నిర్వహించిన పాదయాత్రలో ఇండ్లులేక

## తెలంగాణ హైకోర్టు నూతన ప్రధాన న్యాయమూర్తిగా అపరేష్ కుమార్ సింగ్





దేశంలో పలువురు ప్రధాన న్యాయమూర్తులు, న్యాయమూర్తుల బదిలీలు

ఆమోదం తెలిపిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

ఏపీ హైకోర్టు జడ్జిగా జస్టిస్ బట్టు దేవానంద్

2లో

## మల్లన్న గన్‌మన్ల తీరుపై సిపి సీరియస్



2లో.

## కాళేశ్వరం ఎత్తిపోతలపై తీవ్రనిర్లక్ష్యం

కాలంకాదు..కాంగ్రెస్ కాటేస్తోంది

రైతులు ప్రశ్నిస్తున్నా పట్టించుకోని ప్రభుత్వం

ఎక్స్ వేదికగా కెటిఆర్ ఘాట విమర్శలు



2లో.

## గోవా గవర్నర్‌గా అశోకగజపతి రాజు

### కొత్తగా ముగ్గురు గవర్నర్ల నియామకం

ఉత్తర్వులు జారీచేసిన రాష్ట్రపతి

హర్యానా గవర్నర్‌గా ప్రొఫెసర్ ఆషింకుమార్ ఘోష్, లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవీందర్ గుప్తా





2లో

## విద్వేష పూరిత ప్రసంగాల కట్టడికి చర్యలు

-కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీం ఆదేశం



2లో.

అనుక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక



# మహిళలు ఆర్థికంగా ఎదిగి ఆత్మగౌరవంతో జీవించాలి

భయాందోళనలతో గడిపిన ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మొదటి దశలో 4 లక్షల 50 వేల ఇండ్లు 22 వేల 500 కోట్లతో మంజూరు చేశామని, ప్రతి ఇంటికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నామని అన్నారు. ప్రతి వారం రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లకు నిధులు విడుదల చేస్తుందని ఎక్కడా కూడా నిధుల సమస్య లేదని అన్నారు. గ్రామ పెద్దలను పిలిచి వారి సమక్షంలో పండుగ వాతావరణంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభం కావాలని అన్నారు. రాజకీయాలకతీతంగా పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. 93 లక్షల పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యాన్ని రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. సంక్షేమ హాస్టళ్లలో చదివే విద్యార్థులకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జిలను పెంచామని, 104 చోట్ల యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను ఏర్పాటుకు మంజూరు చేసుకున్నామని, మహిళల కోసం 6 వేల 632 కోట్లు ఖర్చు చేసి రాష్ట్రంలో ఎక్కడికి వెళ్ళినా ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని అన్నారు.గత పాలకుల హయాంలో నిర్లక్ష్యం చేసిన వడ్డీ లేని రుణాలను ప్రజా ప్రభుత్వం పునరుద్దరించామని అన్నారు. కోటీ మంది మహిళలను కోటీశ్వరులుగా చేయాలని ఉద్దేశ్యంతో సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయలు మహిళలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. మొదటి సంవత్సరం 21 వేల 632 కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు అందించామని, 5 సంవత్సరాల్లో లక్ష కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని అన్నారు. జూలై 12 నుంచి జూలై 21 వరకు వడ్డీ లేని రుణాల చెక్కులను మహిళలకు పంపిణీ చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ లను ఏర్పాటు చేసి కరెంట్ వ్యాపారం నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నామని, మధిర నియోజకవర్గంలో 4 ఎకరాల విస్తీర్ణంలో 2 మెగా వాట్ల ప్లాంట్ ఉత్పత్తి ఒప్పందం చేశామని అన్నారు.సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు కోసం రైతులు భూమి ఇవ్వడానికి ముందుకు వస్తే ప్రతి సంవత్సరం 35 వేల రూపాయలు లీజు ఇస్తామని చెప్పారు. ఆర్టిసి సంస్థకు అద్దె బస్సులు మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రతి వ్యాపారంలో మహిళలను భాగస్వామ్యం చేసేలా పరిశ్రమ పార్కులో మహిళా సంఘాలకు భాగస్వామ్యం కల్పిస్తున్నామని, అదే విధంగా ఎం.ఎస్.ఎం. ఈ పార్కులు ప్రత్యేకంగా మహిళల కోసం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు 2 లక్షల రూపాయల లోన్ బీమా, 10 లక్షల రూపాయల ప్రమాద బీమా కార్యక్రమం చేపట్టిందని అన్నారు. పాఠశాల ఏకరూప దుస్తులు మహిళా సంఘాల ద్వారా కుట్టించి సరఫరా చేస్తున్నామని, మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ ప్రతి మండలంలో అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. బహుళ సార్థక ప్రాజెక్టుల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. 20 వేల కోట్ల రూపాయలతో ఆర్ అండ్ బీ రోడ్ల అభివృద్ధికి చర్యలు చేపట్టామని అన్నారు. వడ్డీ లేని రుణాలతో మహిళలు ఆర్థికంగా ఎదగాలని అన్నారు. రాష్ట్ర సెర్ప్ సిఈఓ డి. దివ్య మాట్లాడుతూ అందుకున్న విజయం అందరికి పంచుద్దాం అనే నినాదంతో మహిళా సంఘాలలో నూతన సభ్యులను చేర్చాలని, 60 సంవత్సరాలు దాటిన వారు ప్రత్యేక సంఘం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. దివ్యాంగ సంఘం ప్రతి గ్రామంలో ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. మహిళా సంఘాలకు అందించిన రుణాలు 99 శాతం తిరిగి చెల్లిస్తున్నారని అన్నారు. గత ఏడాది కంటే 2024-25 సంవత్సరంలో 6 వేల కోట్లు అధికంగా రుణాలు తీసుకున్నా రని అన్నారు. ప్రతి గ్రూప్ కు 5 లక్షల వరకు వడ్డీ ప్రభుత్వం తిరిగి చెల్లిస్తుందని అన్నారు. ప్రతి నెలా మహిళా సంఘాల సభ్యులు సమావేశం నిర్వహించాలని అన్నారు. ఆర్థికంగా బలోపేతం కావడంతో పాటు ఆరోగ్యంగా మహిళలు బలోపేతం కావాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులు, సంక్షేమ శాఖ అధికారులు సమన్వయంతో పని చేస్తూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందించాలని అన్నారు.

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఏకరూప దుస్తులు కుట్టడం, ఆర్టిసికు అద్దె బస్సులు, ఇసుక రీచ్ ల నిర్వహణ, షీ రాక్స్ సెంటర్, స్త్రీ టీ స్టాల్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ ఏర్పాటు వంటి అనేక కార్యక్రమాలను మహిళా సంఘాల ద్వారా నిర్వహిస్తున్నామని అన్నారు. మధిర నియోజకవర్గంలో 4 వేల 800 పైగా ఉన్న మహిళా సంఘాలకు 9 కోట్ల 80 లక్షల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. చింతకాని మండలంలో ఎంపికైన 539 ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు నేడు మంజూరు పత్రాలు పంపిణీ చేస్తున్నామని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వెంటనే గ్రౌండింగ్ చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన నుంచి గృహ ప్రవేశం వరకు ప్రభుత్వ యంత్రాంగం నుంచి పూర్తి సహకారం అందుతుందని, ఇసుక కూడా ఉచితంగా కేటాయిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూలి వడ్డీలేని రుణాల కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రంలో మరోసారి డిప్యూటీ సీఎం ప్రవేశపెట్టారని అన్నారు. మహిళల చేతిలో డబ్బులు ఉండాలని లక్ష్యంతో డిప్యూటీ సీఎం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నారని అన్నారు. అనంతరం మధిర నియోజకవర్గంలోని 4590 స్వయం సహాయక సంఘాల సభ్యులకు 5 కోట్ల 93 లక్షల వడ్డీ లేని రుణాల చెక్కులను అందజేయగా,అందులో చింతకాని మండలం 964 మంది సభ్యులకు ఒక కోటి 22 లక్షలు, బోనకల్ మండలం 853 మంది సభ్యులకు 95 లక్షలు, ముదిగొండ మండలం 1088 మంది సభ్యులకు ఒక కోటి 42 లక్షలు, ఎర్రుపాలెం మండలం 918 మంది సభ్యులకు ఒక కోటి 33 లక్షలు, మధిర మండలం 767అని సభ్యులకు ఒక కోటి రూపాయల వడ్డీ లేని రుణాల చెక్కులను అందుకున్నారు.మధిర నియోజకవర్గానికి చెందిన 40 మంది స్వయం సహాయక సభ్యులకు చెందిన లోన్ భీమా 36 లక్షల 21 వేల వంద రూపాయల చెక్కును, బోనకల్ మండలం లబ్ధిదారునికి 10 లక్షల ప్రమాద భీమా చెక్కులను, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డా. కళావతి బాయి, హౌసింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, చింతకాని మండల ఎంపీడీఓ సి.హెచ్. శ్రీనివాస్ రావు, సంబంధిత అధికారులు, మండల సమాఖ్య సభ్యులు, ఏ.పి.ఎం.లు, మహిళలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# గోవా గవర్నర్‌గా అశోకగజపతి రాజు

న్యూఢిల్లీ,**జూలై14(జర్నలిస్ట్ వార్త):**
టీడీపీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు గోవా గవర్నర్ గా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తర్వులు జారీ చేశారు. ఇవాళ రెండు రాష్ట్రాలకు గవర్నర్ లను, ఒక కేంద్ర పాలిత ప్రాంతానికి లెఫ్టినెంట్ గవర్నర్‌ను నియమించారు. గోవా గవర్నర్‌గా అశోక్ గజపతి రాజు, హర్యానా గవర్నర్‌గా ప్రొఫెసర్ ఆషింకుమార్ ఘోష్, లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవీందర్ గుప్తాలను కేంద్రం నియమించింది. ఈ నియామకాలు తక్షణమే అమలులోకి వస్తాయని రాష్ట్రపతి భవన్ అధికారికంగా ప్రకటించింది.
విజయనగరానికి చెందిన అశోక్ గజపతి రాజు తెలుగుదేశం పార్టీ (టీడీపీ) సీనియర్ నాయకుడు మరియు పొలిట్ బ్యూరో సభ్యుడు. గతంలో ఆయన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా పనిచేశారు. రాజకీయంలో నాలుగు దశాబ్దాల అనుభవం ఉన్న ఆయన, విజయనగరం రాజవంశానికి చెందిన ప్రముఖ వ్యక్తి. ఆయన గోవా గవర్నర్‌గా నియమితులవడంపై టీడీపీ నాయకులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఇక, హర్యానా గవర్నర్‌గా ఇప్పటివరకు బండారు దత్తాత్రేయ సేవలందిస్తూ వచ్చారు. ఆయన స్థానంలో ప్రొఫెసర్ ఆషింకుమార్ ఘోష్‌ను కేంద్రం నియమించింది. విద్యారంగంలో ప్రముఖుడైన ఘోష్, ఈ కీలక పదవిని చేపట్టనున్నారు. అలాగే, లడఖ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కవీందర్ గుప్తా నియమితులయ్యారు.
తెలుగు రాష్ట్రాల నుంచి గవర్నర్‌లుగా పనిచేసిన వారి సంఖ్య గణనీయంగా ఉంది. ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర వంటి పెద్ద రాష్ట్రాలతో పాటు వివిధ రాష్ట్రాల్లో 20 మంది తెలుగు వారు గవర్నర్‌లుగా సేవలందించారు. వీరిలో ముఖ్యమంత్రులుగా పనిచేసిన ప్రముఖులు కూడా ఉన్నారు.

# సాక్ష్యంగా ఫోన్ రికార్డింగులు

- భార్య ఫోన్ సీక్రెట్ రికార్డింగ్.. సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- రికార్డింగులు సాక్ష్యంగా పరిగణించవచ్చని తెలిపిన సుప్రీం

న్యూఢిల్లీ,**జూలై14(జర్నలిస్ట్ వార్త):**
భార్యాభర్తల మధ్య వివాహ బంధం ఎలా ఉందో భాగస్వామి ఫోన్ సీక్రెట్ రికార్డింగ్ లు స్పష్టం చేస్తాయని భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. పంజాబ్‌లోని బఠిండాకు చెందిన ఒక వ్యక్తి తన భార్య నుంచి విడాకులు కోరుతూ కోర్టును ఆశ్రయించడంతో అత్యున్నత న్యాయస్థానం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది.ఇలాంటి కేసుల్లో భాగస్వామి ఫోన్ రికార్డింగ్ లను సాక్ష్యంగా పరిగణించవచ్చని సుప్రీంకోర్టు వెల్లడించింది. వారి మధ్య వివాహ బంధం బలంగా లేదనే విషయాన్ని ఆ రికార్డింగ్ లు స్పష్టం చేస్తాయని అభిప్రాయపడింది. ఈ వ్యవహారంపై అంతకుముందు పంజాబ్, హర్యానా హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు పక్కన పెట్టింది.బఠిండాకు చెందిన ఒక వ్యక్తి తన భార్య తన పట్ల క్రూరంగా ప్రవర్తిస్తోందని ఆరోపిస్తూ ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించారు. అందుకు సాక్ష్యంగా వారి మధ్య జరిగిన ఫోన్ సంభాషణ రికార్డింగులను సమర్పించారు. దీనిని పరిగణనలోకి తీసుకున్న ఫ్యామిలీ కోర్టు విడాకుల కేసు విచారణను ప్రారంభించింది. దీనిని ఆమె పంజాబ్ హర్యానా హైకోర్టులో సవాల్ చేసింది.తనకు తెలియకుండా, తన సమ్మతి లేకుండానే రికార్డింగ్ చేశాడని, వాటిని సాక్ష్యంగా పరిగణిస్తే తన ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినట్లే అవుతుందని భార్య హైకోర్టుకు తెలిపింది. విచారణ అనంతరం హైకోర్టులో ఆమెకు ఊరట దక్కింది. ఫ్యామిలీ కోర్టు ఉత్తర్వులను పక్కన పెట్టింది. దీంతో ఆ భర్త సుప్రీంకోర్టును ఆశ్రయించారు.భార్యాభర్తల మధ్య సంభాషణకు సంబంధించిన రికార్డింగ్ లను సాక్ష్యాలుగా పరిగణిస్తే వైవాహిక బంధాలు ప్రమాదంలో పడతాయని కొందరు చెబుతున్నారని, కానీ భాగస్వాములు ఒకరిపై మరొకరు నిఘా పెట్టే పరిస్థితి వచ్చిందంటే వారి వైవాహిక బంధం ఎంతగా బీటలు వారిందో అర్థం చేసుకోవచ్చునని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. పరస్పరం విశ్వాసం లేదని అర్థమవుతోందని, అలాంటి వాటిని సాక్ష్యాలుగా పరిగణించవచ్చునని తెలిపింది. హైకోర్టు ఉత్తర్వులను కొట్టేసిన సుప్రీంకోర్టు, ఫ్యామిలీ కోర్టులో విచారణ కొనసాగించవచ్చునని తెలిపింది.

# జలవివాదంపై కేంద్రం చొరవ

**(మొదటి పేజి తరువాయి)**
చంద్రబాబు బనకచర్ల ప్రతిపాదనలతో గోదావరి జలాలపై రచ్చ సాగుతోంది. ఈ క్రమంలో కేంద్రం ఈ భేటీ ఏర్పాటుచేయడం గమనార్హం. అయితే రేవంత్ ఢిల్లీ వెళతారా లేదా అన్నది ఇంకా తెలియాల్సి ఉంది. ఇకపోతే ఏపీ సీఎం చంద్రబాబు మంగళవారం ఢిల్లీ వెళ్లనున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు ఆయన అక్కడికి చేరుకోనున్నారు. కేంద్రమంత్రులు అమిత్‌షా, అశ్వినీ వైష్ణవ్, సీఆర్ పాటిల్‌తో సమావేశం కానున్నారు. ఈనెల 17న రాత్రి 9 గంటలకు తిరిగి విజయవాడకు చంద్రబాబు చేరుకోనున్నారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు రెండు రోజులు ఢిల్లీలో పర్యటించనున్నారు. మంగళ, బుధవారాల్లో కేంద్ర హోంమంత్రి అమిత్ షా సహా పలువురు కేంద్ర మంత్రులతో సీఎం చంద్రబాబు భేటీ- కానున్నారు. రాష్ట్ర ప్రాజెక్టులు, నిధులపై కేంద్ర మంత్రులతో సీఎం చర్చించనున్నారు. మాజీ ప్రధాని పీవీ సంస్మరణ సభ, సీఐఐ బిజినెస్ మీట్‌లో చంద్రబాబు పాల్గొననున్నారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, మంత్రులు అశ్వినీ వైష్ణవ్, సీఆర్ పాటిల్, మన్సుఖ్ మాండవీయ, నీతి ఆయోగ్ సభ్యుడు వీకే సారస్వత్ తదితరులతో సీఎం చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో భేటీ కానున్నారు. రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులు, వాటికి అవసరమైన నిధులు, పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు సహా వేర్వేరు అంశాలపై సీఎం కేంద్ర మంత్రులతో చర్చించ నున్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించిన పనుల గురించి కూడా ఆయా మంత్రిత్వ శాఖతో సీఎం చర్చలు చేయనున్నారు. ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం 4.30కు ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం లైబ్రరీలో జరుగనున్న మాజీ ప్రధాని పీవీ నరసింహారావు సంస్మరణ కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రసంగించనున్నారు. బుధవారం కేంద్ర కార్మిక ఉపాధి కల్పనా మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం కానున్నారు. నార్త్ బ్లాక్‌లో కేంద్ర జల శక్తి శాఖ మంత్రి సీఆర్ పాటిల్, ఆర్థిక శాఖామంత్రి నిర్మలా సీతారామన్‌తో ముఖ్యమంత్రి ప్రత్యేకంగా భేటీ- కానున్నారు. ఎల్లుండి సాయంత్రం భారత పరిశ్రమల సమాఖ్య నిర్వహించే బిజినెస్ కాన్ఫరెన్స్‌కు ముఖ్యమంత్రి హాజరు కానున్నారు. ఇదిలావుంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో 8 మంది మంత్రులు, అధికారుల బృందం ఈ నెల 26న సింగపూర్ పర్యటనకు వెళ్లనుంది. ఈనెల 30వ తేదీ వరకు ఈ బృందం సింగపూర్ లో పర్యటించనుంది.మంత్రులు లోకేశ్,నారాయణ,టీ-బీ భరత్, ఐఏఎస్ అధికారులు కాటంనేని భాస్కర్, ఎన్.యువరాజ్,కార్తికేయ మిశ్రా,కె.కన్నబాబు,సాయికాంత్ వర్మ ఈ బృందంలో ఉంటారు.పర్యటన ప్రధాన అజెండా రాజధాని నిర్మాణానికి సంబంధించిన అంశాలను అధ్యయనం చేయడమేనని సమాచారం. సింగపూర్ నగర ప్రణాళిక, నగర సుందరీకరణ, ఉద్యానవనాలు, ఓడరేవులు, మౌలిక వసతుల కల్పన, భవిష్యత్తు సాంకేతికతను అందిపుచ్చుకోవడం వంటి విషయాలను బృందం అధ్యయనం చేయనుంది.

# తెలంగాణ హైకోర్టు నూతన ప్రధాన న్యాయమూర్తిగా అపరేష్ కుమార్ సింగ్

న్యూఢిల్లీ,**జూలై14(జర్నలిస్ట్ వార్త):**
తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ నియమితులయ్యారు. పలువురు ప్రధాన న్యాయమూర్తులు, న్యాయమూర్తుల బదిలీలకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం తెలిపారు. సుప్రీంకోర్టు కొలీజియం సిఫార్సులను రాష్ట్రపతి ఆమోదించడంతో కేంద్ర న్యాయశాఖ బదిలీ ఉత్తర్వులు జారీ చేసింది.ప్రస్తుతం త్రిపుర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ తెలంగాణ హైకోర్టుకు బదిలీ అయ్యారు. ఝూర?ండ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ ఎం. ఎస్. రామచంద్రరావును త్రిపుర హైకోర్టుకు, మద్రాస్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ కే. ఆర్. శ్రీరామ్‌ను రాజస్థాన్‌కు, రాజస్థాన్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ మణీంద్ర మోహన్ శ్రీవాస్తవను మద్రాస్ హైకోర్టుకు బదిలీ చేశారు. మద్రాస్ హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్న జస్టిస్ బట్టు దేవానంద్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. ఆయన గతంలోనూ ఏపీ హైకోర్టు న్యాయమూర్తిగా పని చేశారు.

# రేషన్ కార్డు పేదవాడి ఆకలి తీర్చే ఆయుధం

**(మొదటి పేజి తరువాయి)**
సోమవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. అలాగే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఆయన.. రూ. 34. 20 కోట్ల విలువైన పనులు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాతో కాంగ్రెస్ పార్టీకి విడదీయరాని బంధం ఉందని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి అన్నారు. రేషన్ కార్డు పేదవాడి ఆత్మగౌరవం గుర్తింపు అన్నారు. ఆకలి తీర్చే ఆయుధమని తెలిపారు. తెలంగాణలో కొత్తగా 3. 58 లక్షల రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నట్లు- వివరించారు. కొత్త రేషన్ కార్డుల ద్వారా 11.3 లక్షల మందికి లబ్ధి చేకూరతుందన్నారు. తెలంగాణలో మొత్తం 95. 56 లక్షల మంది రేషన్ కార్డులు అందుకున్నారని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి విపులీకరించారు. నల్గొండ చరిత్రే.. తెలంగాణ చరిత్ర అని కొనియాడారు. జిల్లా అభివృద్ధి అంతా కాంగ్రెస్ హయాంలోనే జరిగిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో రేషన్ షాపులు తెరవలేదని.. బెల్ట్ షాపులు తెరిచారంటూ వ్యంగ్యంగా అన్నారు. రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం ఇస్తుంటే.. ఓర్వ లేక తమ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయంటూ మండిపడ్డారు. రైతు పండించిన పంటను కొనుగోలు చేస్తున్నామని.. రైతుకు బోనస్ సైతం ఇస్తున్నామని చెప్పారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టుల వల్లే నేడు నల్గొండ జిల్లాకు నీళ్లు వస్తున్నాయని గుర్తు చేశారు. పోరాట యోధులను అందించిన గడ్డ నల్గొండ అని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీ చేస్తామని చెప్పిన తమ ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. అయితే తమ ప్రభుత్వం రైతు భరోసా ఎగ్గొట్టిందంటూ దుష్ప్రచారం చేశారని ప్రతిపక్షాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ కేవలం తొమ్మిది రోజుల్లోనే రైతులకు రైతు భరోసా నగదు అందించామన్నారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని తెలిపారు. 18 నెలల్లో మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రవేశపెట్టి మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి రూ. 6, 500 కోట్లు ఖర్చు అయిందని వివరించారు. తమ ప్రభుత్వం కొలువు తీరి రెండేళ్లు పూర్తయ్యే సరికి 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం.. ఆయన హయాంలోనే కూలేశ్వరం అయ్యిందని ఎద్దేవా చేశారు. కూలేశ్వరం ప్రాజెక్టు దగ్గరే వారిని ఉరి తీసినా తప్పు లేదన్నారు. ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమా? అంటూ బీఆర్ఎస్ నేతలకు ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. మూడు అడుగులున్న స్థానిక నేత ఎగిరెగిరి పడుతున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్లు అవకాశం ఇచ్చినా తుంగతుర్తికి నీళ్లు ఎందుకు తేలేదంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని సీఎం సూటిగా ప్రశ్నించారు. తుంగతుర్తికి నీరు తేవడమంటే.. గ్లాస్‌లో సోడా పోసినట్లు కాదంటూ బీఆర్ఎస్ నేతకు ఈ సందర్భంగా చురకలంటించారు. దొర ముందు చేతులు కట్టుకుని గ్లాస్‌లో సోడా పోయడమే నీకు తెలుసంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిపై మండిపడ్డారు. సొంత మండలానికి ఎమ్మార్వో, ఎంపీడీవో ఆఫీస్‌లే కాదు.. పోలీస్ స్టేషన్ సైతం తెచ్చుకోలేని ఘనత బీఆర్ఎన్ నేతలదంటూ వ్యంగ్యంగా అన్నారు. . నాడు గంజికి లేని మూడు అడుగుల నాయకుడు.. నేడు బెంజి కార్లలో తిరుగు తున్నారంటూ జగదీశ్వర్ రెడ్డిపై వ్యంగ్య బాణాన్ని సీఎం రేవంత్ రెడ్డి సంధించారు. పదేళ్లు అధికారంలో ఉన్నా పేదలకు రేషన్ కార్డు, సన్నబియ్యం ఇవ్వాలనే ఆలోచన బీఆర్ఎస్ నేతలకు రాలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 3.10 కోట్ల మందికి సన్న బియ్యం పంపిణీ చేశామని.. రేషన్ దుకాణాల వద్ద జనాలు బారులు తీరుతున్నారన్నారు. పంటలకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ ఇచ్చామని.. వ్యవసాయం దండగ కాదు.. పండగలా చేశామన్నారు. దేశం తలెత్తుకునేలా వరి ధాన్యం ఉత్పత్తి చేస్తున్నామని చెప్పారు. రైతు రాజు అయినప్పుడే ఇందిరమ్మ ఆత్మశాంతిస్తుందని ఆసక్తిక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వం సహాయక సంఘాలను పట్టించుకోలేదు. మేము అధికారంలోకి వచ్చిన తరువాత స్వయం సహాయక సంఘాలకు పెట్రోల్ బంకులు అప్పగించాం. ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంకులు, సోలార్ పవర్‌ను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. మూడు అగుడుల వ్యక్తి నన్ను అడ్డుకుంటానని అంటున్నాడు. గ్లాసులో సోడా పోసినంత ఈజీ కాదు.. గోదావరి నీళ్లు తేవడం. ఒక్కసారి అడ్డుకుని చూడు, మా దామన్న చూసుకుంటాడని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ తదతరులు పాల్గొన్నారు.

# మల్లన్న గన్‌మన్ల తీరుపై సిపి సీరియస్

**జూలై14(జర్నలిస్ట్ వార్త):**
బోడుప్పల్: తీ న్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కా ర్యాలయంపై దాడి కేసులో గన్‌మెన్ల వ్యవహార తీరుపై రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బా బు సీరియస్‌గా పరిగణించారు. ఎమ్మెల్సీ చింతపండు నవీన్ బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో ఆగ్రహం వ్యక్తం చే సిన జాగృతి కార్యకర్తలు ఆదివారం ఫిర్జాదీగూడలోని తీన్మార్ మల్లన్న కార్యాలయంపై దాడి చే శారు. ఈ సమయంలో జాగృతి కార్యకర్తలు మల్లన్నపై దాడి చేసేందుకు ప్రయత్నించడంతో గన్‌మెన్లు ఆరు రౌండ్లు కాల్పులు జరిపారు. కా ల్పుల్లో జాగృతి కార్యకర్త సాయికి గాయాలు కా వడంతో చికిత్స పొందుతున్నాడు. వెంటనే సం ఘటన స్థలాన్ని పరిశీలించిన మల్కాజ్‌గిరి డిసిపి పద్మజ, ఎసిపి చక్రపాణి పరిశీలించి రాచకొండ పోలీస్ కమిషనర్‌కు నివేదిక సమర్పించారు. '

# కాళేశ్వరం ఎత్తిపోతలపై తీవ్రనిర్లక్ష్యం

## ఎక్స్ వేదికగా కెటిఆర్ ఘాట విమర్శలు

హైదరాబాద్,**జూలై14(జర్నలిస్ట్ వార్త):** కాళేశ్వరం నీళ్లను ఎత్తిపోయకుండా చేసిన సర్కార్ నిర్లక్ష్యం వల్ల కాలువల్లో నీళ్లకు బదులు రైతుల కన్నీళ్లు పారుతున్నాయని బిఆర్ఎస్ నేత కెటిఆర్ మండిపడ్డారు. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో వ్యవసాయాన్ని దండగ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో వచ్చిన నీళు ... కాంగ్రెస్ పాలనలో ఎందుకు రావడం లేదని రైతులే ప్రశ్నిస్తున్నారన్నారు. రైతులకు కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుందని కేటీఆర్ ట్వీట్ చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై మరోసారి కేటీఆర్ ఫైర్ అయ్యారు. సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా మాజీ మంత్రి స్పందిస్తూ.. 'కాలం కాటేయడం లేదు.. కాంగ్రెస్ ప్రభుత్వం కాటేస్తున్నది. కరువు కాటేయడం లేదు.. కాలువల్లో నీళ్లు వారించకుండా కాంగ్రెస్ కాటేస్తున్నది. కాళేశ్వరం నీళ్లను ఎత్తిపోయకుండా కక్షగట్టిన సర్కార్ నిర్లక్ష్యం మూలంగా కాలువల్లో నీళ్లకు బదులు రైతుల కన్నీళ్లు పారుతున్నాయి. అద్దాలమేడలో ఊరేగుతున్న అబద్దాల కాంగ్రెస్ మూలంగా అంధకారంలో తెలంగాణ రైతన్న ఆందోళన చెందుతున్నాడు. దశాబ్దాల పాలనలో దండగ చేసిన వ్యవసాయాన్ని దశాబ్ద బీఆర్ఎస్ పాలనలో పండగ చేస్తే .. ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో తిరిగి దండగ చేశారు. కానీ పండగల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఊరేగుతున్నది. బీఆర్ఎస్ పాలనలో వచ్చిన కాళేశ్వరం నీళ్లు.. కాంగ్రెస్ పాలనలో ఎందుకు రావడం లేదని రైతన్నలు ప్రశ్నిస్తున్నారు. దాదాపు ఆరువందల మీటర్ల ఎత్తున ఎగిసిన కాళేశ్వరం నీళ్లు సుమారు 450 కిలోమీటర్ల దూరం ప్రయాణించి సూర్యాపేట జిల్లాలోని పెన్‌పహాడ్ మండలంలో రావిచెరువు వరకు చేరి రైతుల పొలాలను తడిపిన నీళ్లు నేడెందుకు పారడం లేదని రైతన్నలు ప్రశ్నిస్తున్నారు. శ్రీరాంసాగర్ కింద 2001లో పూర్తయిన కాకతీయ వరద కాలువ 22 ఏళ్ల తర్వాత కాళేశ్వరం ఎత్తిపోతల మూలంగా 153 కిలోమీటర్లు ప్రయాణించి చివరి ఆయకట్టు-కు చేరాయి. కానీ నేడు మేడిగడ్డ మరమ్మతులు చేయకుండా, కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి నీళ్లు ఎత్తిపోసి సాగునీరు ఇచ్చే అవకాశం ఉన్నా, కాంగ్రెస్ సర్కార్ ఉద్దేశపూర్వక నిర్లక్ష్యంతో అటువైపు కన్నెత్తి చూడడం లేదు. వ్యవసాయంపై కక్షగట్టిన కాంగ్రెస్ సర్కార్ రైతన్నలకు శిక్ష వేస్తున్నది. కాంగ్రెస్ కుట్రలను చేధిస్తాం. తెలంగాణ రైతన్నలను కాపాడుకునేందుకు నిరంతరం పోరాడతాం' అంటూ కేటీఆర్ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

# విద్వేష పూరిత ప్రసంగాల కట్టడికి చర్యలు -కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు సుప్రీం ఆదేశం

న్యూఢిల్లీ**జూలై14(జర్నలిస్ట్ వార్త):**
విద్వేషపూరిత ప్రసంగాల కట్టడికి తగిన చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ఆదేశించింది. భావ ప్రకటనా స్వేచ్ఛకు భంగం వాటిల్లకుండా చూడాలని కూడా స్పష్టం చేసింది. భావ ప్రకటనా స్వేచ్ఛకు భంగం కలగకుండా.. విద్వేషపూరిత ప్రసంగాలను నిలువరించే మార్గాలపై సలహాలు, సూచనలు ఇవ్వాలని రాష్ట్రాలు, కేంద్ర ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు కోరింది.వాక్ స్వాతంత్య్ర విలువను పౌరులు తెలుసుకోవాలని, ఇలాంటి వ్యవహారాల్లో సంయమనం పాటించాలని అత్యున్నత న్యాయస్థానం సూచించింది. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ శర్మిష్ఠా పనోలీపై ఫిర్యాదు చేసిన వజహత్ ఖాన్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా సుప్రీం ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. విద్వేష ప్రసంగాలు చేసే వారికి అవి ఎంత అసభ్యకరంగా, అనుచితంగా ఉంటున్నాయో ఎందుకు అర్థం కావట్లేదని పేర్కొంది. ఇలాంటి వ్యాఖ్యలను షేర్ చేయకుండా కొన్ని కట్టడి చర్యలు చేపట్టాల్సిన అసవరం ఉందని తెలిపింది.. ప్రజలు కూడా ఇలాంటి వాటిని షేర్ చేయకుండా సంయమనం పాటించాలని తెలిపింది. మేం ఇక్కడ సెన్సార్‌షిప్ గురించి మాట్లాడట్లేదు. కానీ, ప్రజలు ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉంది. సామాజిక మాధ్యమాల్లో ఈ విభజన ధోరణిని అడ్డుకోవాల్సిందేనని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఇలాంటి కేసుల్లో ప్రభుత్వాలు జోక్యం చేసుకోవాలని ఎవరూ కోరుకోరు. కానీ, భావ ప్రకటనా స్వేచ్ఛపై బాధ్యతాయుత ఆంక్షలు సరైనవే. వాక్ స్వాతంత్య్రం, భావ వ్యవక్తీకరణ విలువలను ప్రజలు అర్థం చేసుకోవాలని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది.

## చట్టాలపై అవగాహన కలిగిఉండాలి.

లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి.





**వేలేరు/జులై14(జర్నలిస్ట్ వార్త ):** చట్టాలపై అవగాహన కలిగి ఉండడం చాలాముఖ్యం, ప్రతిఒక్కరూ తమహక్కులు, బాధ్యతలు తెలసుకోవడానికి చట్టాలు సామాజిక జీవనంలో న్యాయాన్ని కాపాడడానికి సమాజంలో ప్రతిఒక్కరిని సమానంగా చూసేల చేస్తుందని లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి అన్నారు. సోమవారం వేలేరు మండలంలోని శాలపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅథిధిగా హాజరై మాట్లాడారు, సఖి వన్ స్టాఫ్ సెంటర్ సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్, మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతోందని సమాజంలో అన్యాయానికి గురైన వారికి ఐదురకాల సేవలు అందించబడుతోందని అవి కౌన్సిలింగ్, న్యాయ, వైద్య, పోలీస్ తాత్కాలిక వసతి సేవల గురించి వివరిస్తూ హక్కులు బాధ్యతలను తెలుసుకోవడానికి, న్యాయాన్ని కాపాడడానికి, నేరాలను నివారించడానికి, సమాజంలో ప్రతిఒక్కరినీ సమానంగా చూస్తోందని, బాలల హక్కుల పరిరక్షణకు సఖి సెంటర్ 24, గంటలు, పనిచేస్తుందని ఎవరైన సమస్యలు ఉన్నవారు 181 మహిళా హెల్ప్ లైన్, చైల్డ్ లైన్ 1098, 0870-2452112, 7382983088 అను నెంబర్లకు కాల్ చేసి బాధిత మహిళలు సహాయం పొంద వచ్చున్నారు ఈకార్యక్రమంలో నఖి కేసు వర్కర్ అనూష, సిసి అశోక్, ఎస్ హెచ్ జి గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అశ్రునయనాల నడుమ

### మాజీ జడ్పిటిసి చాడ సరిత అంత్యక్రియలు.

పార్థీవ దేహానికి నివాళులు అర్పించిన ఎంఎల్ ఎ కడియం శ్రీహరి, మాజీ మంత్రి దయాకర్ రావు, మాజీఎంఎల్ఎలు





**వేలేరు/జులై14(జర్నలిస్ట్ వార్త):** వేలేరు మండల తొలిమాజీ జడ్ పిటిసి చాడ సరిత ఆదివారం ఉదయం అనారోగ్యంతో హైదరాబాద్ లోని ఓహాస్పిటల్లో మృతిచెందగా ఆదివారం సాయంత్రం తన స్వగృహమైన మల్లికుదుర్లలో మండల ప్రజలు, వివిధ రాజకీయ నేతల సందర్శనార్ధం ఉంచగా సోమవారం స్టేషన్ ఘన్ఎంఎల్ఏ కడియం శ్రీహరి, మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్రావు, మాజీఎంఎల్ ఎలు డా.టి రాజయ్య, దాస్యం వినయ్ భాస్కర్, ఒడితెల సతీష్ కుమార్, బిఆర్ఎస్ రాష్ట్రనాయకుడు రాకేష్ రెడ్డి, మాజీ జడ్ పిచైర్మన్ సుధీర్ కుమార్, డిసిసిబి డైరెక్టర్ గంర్రెడ్డి రాజేశ్వర్ రెడ్డి తదితరులు హాజరై పార్దీవదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు అనంతరం డా, టి రాజయ్య, బిఆర్ఎస్ నాయకుడు రాకేష్ రెడ్డి సరిత పార్ధీవ దేహాన్ని మోసి అంత్యక్రియలలో పాల్గొన్నారు, కార్యక్రమంలో మాజీ ఎంపిపి నిమ్మిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల ఇంచార్జ్ ఇట్టబోయిన భూపతిరాజు, మల్కిరెడ్డి రాజేశ్వరెడ్డి, కీర్తి వెంకటేశ్వర్లు, గోదల రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు

### జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే ఐపీస్

**భూపాలపల్లి/జూలై14(జర్నలిస్ట్ వార్త):**



అనధికార చిట్ ఫండ్, అక్రమ ఫైనాన్స్ వ్యాపారం చేస్తూ, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న సంబంధిత వ్యక్తులపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే ఐపీస్ హెచ్చరించారు. సోమవారం ప్రజా దివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా నలుమూల నుంచి వచ్చిన 24 మంది బాధితులు ఎస్పీ ని కలిసి తమ సమస్యలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు బాధితులు అనధికార చిట్ ఫండ్, అక్రమ ఫైనాన్స్ ఆగడాలపై ఎస్పీ పి ర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో అనుమతుల్లేని, అనధికార చిట్ ఫండ్ ఫైనాన్స్, దందాలు చేసే వారిపై కేసుల నమోదుతో పాటు చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనధికార చిట్ ఫండ్, అక్రమ ఫైనాన్స్ వ్యాపారం వల్ల ఇబ్బందులు ఎదుర్కొనే జయశంకర్ జిల్లా ప్రజలు, తమ సమస్యలను సిసిఎస్/ టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ కు 87126 58108 కు ఫోన్ ద్వారా తెలుపవచ్చని, పేర్కొన్నారు. పేదలు, సామాన్య ప్రజలు ఇబ్బందులకు గురికావద్దనేది పోలీసు శాఖ అభిమతమని ఎస్పీ స్పష్టం చేశారు.

## మానవ హక్కులను ప్రజల్లోకి తీసుకెళ్లండి

### వైరా ఎ.సి.పి. రెహమాన్



**వైరా/జూలై 14(జర్నలిస్ట్ వార్త):** మానవ హక్కులను ప్రజల్లోకి తీసుకెల్లాలనివైరా ఎ.సి.పి. రెహమాన్ అన్నారు. సోమవారంవైరా ఎ సి పి. రెహమాన్ హ్యూమన్ రైట్స్ సొసైటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హ్యూమన్ రైట్స్ సొసైటీ వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం ఈ సొసైటీ ద్వారా పలు సామాజిక కార్యక్రమాలు చేస్తున్నామని, ప్రతి మండల కేంద్రం లో ఆశా కార్యకర్తలకు, డ్వాక్రా మహిళలకు, అంగన్వాడీ టీచర్ లకు, ఫీల్డ్ అసిస్టెంట్ లకు, హైస్కూల్ విద్యార్థులకు మానవ హక్కులు - చట్టాలపై అవగాహన కల్పిస్తున్నామని. ఎ.సి.పి కి వివరించారు. ఈ సందర్భంగా హ్యూమన్ రైట్స్ సొసైటీ ద్వారా చేస్తున్న కార్యక్రమాల ఎ సి పి రెహమాన్ సొసైటీ సభ్యులను అభినందించారు.మానవ హక్కులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆయన సూచించారు.నాకు కూడా సామాజిక కార్యక్రమాలంటే ఇష్టమని, మీరు చేసే కార్యక్రమాలలో అవకాశం చూసుకొని తప్పనిసరిగా పాల్గొంటానని ఆయన అన్నారు. సమాజంలో ఎక్కువగా సీనియర్ సిటిజెన్ యాక్ట్ పై అవగాహన కల్పించాలని వారు సూచించారు. అనంతరం ఎ సి పి రెహమాన్ ని హ్యూమన్ రైట్స్ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ సొసైటీ వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం,కో ఫౌండర్ ఆదూరి మణి, నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కోట వెంకట్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిల్లిముంత వెంకటేశ్వరరావు, రాష్ట్ర కన్వీనర్ కువ్వారపు విజయరావు, రాష్ట్ర ప్రోగ్రాం కోఆర్డినేటర్ కన్నెపోగు వెంకటేశ్వర్లరావు(కె వి ఆర్) జిల్లా అధ్యక్షులు పూర్ణకంటి కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు కోట అంజయ్య, జిల్లా జాయింట్ సెక్రటరీ గంజాయి కుమారి, వైరా మండల అధ్యక్షురాలు బుడిగి సునీత పాల్గొన్నారు.

**మానవ హక్కులు - చట్టాలపై శిక్షణ**

రాష్ట్ర వ్యాప్తంగా హ్యూమన్ రైట్స్ సొసైటీ లో పనిచేస్తున్న కార్యకర్తలకు బాలల హక్కులు, విద్యా హక్కు చట్టం, మహిళా హక్కులు, తల్లిదండ్రులు, వయోవృద్ధుల పరిరక్షణ చట్టం మొదలగు వాటిపై శిక్షణ ఇవ్వడం జరిగింది.అనంతరం బహుజన అభ్యుదయ సేవా సమితి ద్వారా చేపట్టే కార్యక్రమాలకు భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకొవలన్నారు. ఈ నెలలో ఎర్రుపాలెం మండలంలో వృద్దులకు మధ్యాహ్న భోజనాన్ని అందించాలని నిర్ణయించడం జరిగిందన్నారు.

## విద్యార్థులకు స్టీల్ ప్లేట్స్ పంపిణీ





**హుజురాబాద్/జూలై14(జర్నలిస్టు వార్త):** గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ వారు పట్టణ కేంద్రంలోని సోమవారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుచున్న 54 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేయుటకు స్టీల్ ప్లేట్స్ ట్రస్ట్ నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్( రిటైర్డ్ టీచర్) మండల విద్యాధికారి శ్రీనివాస్ చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ట్రస్ట్ వారు ప్రతి సంవత్సరము ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేయుటకు స్టీల్ ప్లేట్లను, విద్యార్థులకు టాలెంట్ టెస్టులను నిర్వహించి బహుమతులు అందించడం,పదవ తరగతిలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెరిట్ అవార్డ్స్ ను ఇవ్వడం చాలా అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎస్ మేఘన,ఉపాధ్యాయురాలు మంజుల,సిఆర్పి అమరేందర్, ప్రజా సంఘాల నాయకులు వేల్పుల ప్రభాకర్,మాజీ వర్డ్ కౌన్సిలర్ తాళ్లపల్లి శ్రీనివాస్,మార్తా రవీందర్, బొంగోని రాజమౌళి,దానం ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య

### తక్కలపల్లి మురళీధర్ రావు



**వర్ధన్నపేట/జులై14(జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని ల్యాబార్తి గ్రామ ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థి తక్కలపల్లి మురళీధర్ రావు అన్నారు.సోమవారంబత్తిని సురేష్ సలహా మేరకు ల్యాబర్తి ఉన్నత పాఠశాల అభివృద్ధి కొరకు పూర్వ విద్యార్థి తక్కలపల్లి మురళీధర్ రావు స్పందించి పాఠశాల విద్యార్థుల కొరకు షూస్, సాక్స్, తెలుగు, హిందీ హ్యాండ్ రైటింగ్ బుక్కుల నిమిత్తం 5000 రూపాయలు ఇవ్వడం జరిగినదన్నారు.ఈ సందర్భంగా పిల్లలకు బుక్కులు పంపిణీ చేయడం జరిగినది.ఈ కార్యక్రమం లో టీచర్స్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం పాలన

35 కోట్లతో సుబ్లెడ్ గ్రామ అభివృద్ధికి చర్యలు -అర్హులందరికీ తప్పనిసరిగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి





**ఖమ్మంబ్యూరో/జూన్14(జర్నలిస్ట్ వార్త):** పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం పాలన సాగిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.సోమవారంమంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి తిరుమలాయపాలెం మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.అజ్మీర తండా గ్రామంలో 2 కోట్ల 50 లక్షలతో అజ్మీర తండా నుండి రాకాసి తండా రోడ్డు హై లెవెల్ బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు మరమ్మత్తు పనులకు, హైదర్ సాయి పేట గ్రామంలో హైదర్ సాయి పేట నుండి సీరోలు (ఆకేరు) వరకు ఒక కోటి 65 లక్షలతో, హైదర్ సాయి పేట నుండి చిలక్కోయలపాడు వరకు 90 లక్షలతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జల్లేపల్లి గ్రామంలో జల్లేపల్లి నుండి దేవుని గుట్ట వరకు 4 కోట్ల 18 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. ఈ గ్రామంలో 83 లక్షల రూపాయలతో సిమెంట్ రోడ్లు వేసుకున్నామని, 6 లక్షల రూపాయలతో త్రాగు నీటి ఏర్పాట్లు చేశామని అన్నారు.గత ఏడాది వరదల కారణంగా కొట్టుకొని పోయిన గోపాలపురం జల్లెపల్లి రోడ్డు బ్రిడ్జిను 33 కోట్ల రూపాయలతో, పాతర్లపాడు క్రాస్ రోడ్డు నుంచి రావి చెట్టు తండా రోడ్డు 20 కోట్లతో, పాతర్లపాడు క్రాస్ రోడ్డు నుంచి జల్లెడుపల్లి రోడ్డు 27కోట్లతో చేసుకుంటున్నామని అన్నారు. పేద ప్రజల పిల్లలు చదువుకునేందుకు మంచి వసతులు కల్పించాలని సుబ్లెడ్ గ్రామంలో 2 కోట్ల 70 లక్షలతో నిర్మించనున్న ట్రైబల్ వెల్ఫేర్ హాస్టల్ నిర్మాణ పనులకు, సుబ్లెడ్ గ్రామంలో ఒక కోటి 30 లక్షలతో నిర్మించనున్న పాలేరు-మరిపెడ రోడ్డు లోనీ సైడ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశామని అన్నారు. సుబ్లేడ్ గ్రామంలో కోటి రూపాయలతో సిమెంట్ రోడ్లు వేసుకున్నామని అన్నారు. పాలేరు మరిపెడ రోడ్డు 16 కోట్లతో మంజూరు చేశామని, త్వరలో వీటి పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. సుబ్లెడ్ గ్రామంలో దాదాపు 35 కోట్ల రూపాయలతో గ్రామ అభివృద్ధికి చర్యలు చేపట్టామని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. పేద ప్రజలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఉగాది నుండి రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, నేటి నుంచి 3 లక్షల 55 వేల నూతన రేషన్ కార్డులను జారీ చేస్తున్నామని అన్నారు.22 వేల 500 కోట్లతో ప్రభుత్వం పేద ప్రజల సొంతింటి కల కోసం 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల మొదటి విడతలో మంజూరు చేసిందని అన్నారు. ప్రతి సంవత్సరం ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ఉంటుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఇందిరమ్మ ఇండ్లు అందుతుందని అన్నారు. గత ప్రభుత్వం ఆర్థికంగా దెబ్బతీసినప్పటికి, రైతు భరోసా పథకం క్రింద పెట్టుబడి సహాయం 12 వేల రూపాయలకు పెంచి 9 రోజులలో 9 వేల కోట్లను జమ చేశామని, రైతులకు 21 వేల కోట్ల రుణ మాఫీచేశామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ అందించిందని మంత్రి తెలిపారు.పేద ప్రజలు చదువుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్లలో 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్స్ చార్జీలు పెంపు చేశామని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 200 కోట్ల నిధులు ఖర్చు చేస్తూ యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఎన్. విజయలక్ష్మి, ఆర్ అండ్ బి ఇఇ పవార్, గిరిజన సంక్షేమ శాఖ ఇఇ హరీష్ కుమార్, విద్యా శాఖ ఇ ఇ విన్సెన్ట్, తిరుమలాయపాలెం మండల తహసీల్దార్ విల్సన్, ఎంపిడివో సిలార్ సాహెబ్, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యతలేని రోడ్లుతో కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యం

**ధ్వంసం అవుతున్న ఆర్ అండ్ బి రోడ్లు**
**కోట్ల రూపాయలతో పోసిన రోడ్లు**
**పది కాలాలపాటు ఉండొద్దా....?**
**ప్రజా ధనం దుర్వినియోగం**
**కోట్ల రూపాయలు రోడ్ల పాలు**
**నిద్ర నటిస్తున్న అధికారులు...**



**కల్లూరు/జూలై14(జర్నలిస్ట్ వార్త):** ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి ప్రజలు ఇబ్బందులు పడకుండా రవాణా సౌకర్యాలు కల్పించేందుకు వీలుగా రోడ్లు ఏర్పాటు చేస్తుంటే ఇదే అదునుగా భావిస్తున్న కాంట్రాక్టర్లు కాసులకు కక్కుర్తి పడి అధికారుల కనుసన్నలలో నాణ్యతలకు తిలోదకాలు ఇచ్చి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ డబ్బులు దండుకుంటూ నాణ్యతలేని బీటీ రోడ్లను పోస్తున్నారు.
ఆ రోడ్డు ఎక్కడో కాదండోయ్ మన పక్కనే కల్లూరు నుండి కప్పలబంధం, బత్తులపల్లి మీదుగా పెనుబల్లి కి వెళ్ళే ఆర్ అండ్ బి రోడ్ నాణ్యత లేని రోడ్లు పోయడం వలన పాడైపోయే పరిస్థితి దాపురించింది.పది కాలాలపాటు మన్నికగా ఉండవలసిన రోడ్లు అధికారుల కనుసున్నల్లో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా వ్యవహరించడం వలన కోట్ల రూపాయలు రోడ్డుపాలయ్యే పరిస్థితి ఏర్పడుతుంది.దీనికి తోడు ఫుల్ వీల్స్ ట్రాక్టర్లు రోడ్ పైకి ఎక్కడంతో రోడ్లు చిత్తడిగా మారిపోయే ప్రమాదం కనబడుతుంది.కోట్ల రూపాయలతో పోసిన రోడ్లు ఇంత తొందరగా పాడైపోతుంటే అధికారులు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నరని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.రోడ్లు పాడైపోతున్న అధికారులు చూస్తూ ఊరుకున్నారా...? మనకెందుకులే అని పట్టించుకోవడం లేదా...? ప్రజాదనమే అని అనుకుంటున్నారా....? దీనిని బట్టి పరిశీలిస్తే కంచె చేను మేస్తే కాపలాదారుడు ఏం చేయగలడని ప్రజలు చర్చించుకుంటున్నారు.రోడ్లు ధ్వంసం కాకుండా కాపాడవలసిన అధికార యంత్రాంగం, పాలకులు ఏం చర్యలు చేపడతారో అని ప్రజలు వేచి చూస్తున్నారు.... ఇప్పటికైనా పదికాలాల పాటు ఉండే విధంగా రోడ్లు మన్నికతో ఏర్పాటు చేసే విధంగా చేసి వాటిని కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉందని ప్రజాస్వామ్యకవాదులు, ప్రజలు అంటున్నారు.



# సారా దందా చేసేనికు మా బీసీలతో పొత్తు ఏంటి..?


**తీన్మార్ మల్లన్న పై దాడికి నిరసనగా కల్వకుంట్ల కవిత దిష్టి బొమ్మ దహనం చేసిన వర్ధన్నపేట బీసీ ఐక్య వేదిక**




**వర్ధన్నపేట/జులై14(జర్నలిస్ట్ వార్త):** సారా దందా చేసేనుకు మా బీసీలతో పొత్తు ఏంటి..?అని వర్ధన్నపేట బీసీ ఐక్య వేదిక నాయకులు, తీన్మార్ మల్లన్న టీం వర్ధన్నపేట మండల అధ్యక్షులు ఆకుల మనోజ్,బీసీ ఐక్య వేదిక వ్యవస్థాపక నాయకులు పూజారి రాజు అన్నారు.బీసీ నాయకుడు,బీసీ రాజ్యాధికారం సాధించడం కొరకు ఆ వర్గాల ప్రజలను నిత్యం చైతన్య పరుస్తున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై కల్వకుంట్ల కవితకు చెందిన జాగృతి గుండాలు నిన్న జరిపిన హత్యాయత్నానికి నిరసనగా వర్ధన్నపేట బీసీ ఐక్యవేదిక,తీన్మార్ మల్లన్న టీం వర్ధన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో అంబేద్కర్ జంక్షన్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. బీసీ ఐక్య వేదిక నాయకులు, తిన్ మార్ మల్లన్న టీమ్ నాయకులు కల్వకుంట్ల కవిత దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీల తరుపున గళం ఎత్తి వారిపై దశాబ్దాల కాలం నుండి జరుగుతున్న అన్యాయాలను, అణిచివేతను, దోపిడి విధానాన్ని నిరంతరం ప్రజలకు వివరిస్తూ వారిలో చైతన్యం నింపుతున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై దాడి చేయడం అంటే బీసీలపై దాడి చేయడమే అని బీసీ నాయకులు అన్నారు.నిజంగా కల్వకుంట కవితకు బీసీలపై ప్రేమ ఉంటే 10 ఏండ్లు అధికారంలో వాళ్ళు నాన్న కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బీసీలపై జరుగుతున్న అన్యాయం గురించి గాని బీసీల రిజర్వేషన్లను 33 శాతం నుండి 22 శాతానికి కేసీఆర్ తీసుకొచ్చినప్పుడు ఎందుకు స్పందించలేదని వారు మండిపడ్డారు.అయినా సారా దందా చేసి అడ్డంగా దొరికి జైలుకు పోయొచ్చిన నీకు మా బీసీలతో ఏంటి సంబంధమని,సొంత తండ్రి,సొంత అన్నతో పాటు బిఆర్ ఎస్ పార్టీ నేతలు ఎవరూ కూడా కవితను పట్టించుకోవడం లేదని,ఉనికి కోసం జాగృతి అనే సంస్థలో గూండాలను చేరుకొని బీసీలపై దాడులు చేస్తుందని వారు ఆగ్రహించారు.ఇలాంటి దాడులు ఎన్ని చేసిన కూడా తీన్మార్ మల్లన్న గానీ బీసీ సమాజం గానీ భయపడదని,మా రాజ్యాధికారం మేము సాధించుకునే వరకు విశ్రమించమని ఈ సందర్భంగా బీసీ ఐక్య వేదిక నాయకులు కల్వకుంట్ల కవితను హెచ్చరిస్తూ,మల్లన్న పై దాడికి నిరసనగా ఆమె దిష్టి బొమ్మను దహనం చేశారు.ఈ కార్యక్రమంలో ఆరేల్లి నాగార్జున,ఆవుల ప్రవీణ్,నోముల గౌరవ్, తీన్మార్ మల్లన్న టీం పాలకుర్తి ఇంచార్జి గాడిపెల్లి యాకన్న,తీన్మార్ మల్లన్న టీం పెద్ద వంగర మండల ఇంచార్జి గంటి నవీన్,బీసీ ఐక్య వేదిక సభ్యులు గాండ్ల రమేష్,మామిండ్ల చెన్నయ్య, నోముల గౌరవ్,బూర అశోక్,మడత ప్రశాంత్,గూబ అజయ్,సమ్మెట రాజు తదితర బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చి దిద్దాలనే ప్రభుత్వ లక్ష్యం

**-రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**





**భూపాలపల్లి/జూలై14(జర్నలిస్ట్ వార్త):** ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చి దిద్దాలనే ప్రభుత్వ లక్ష్యంమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం మహదేవ్ పూర్ మండలకేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో గివ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ సౌజన్యంతో పాఠశాలల విద్యార్థులకు షూస్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.మొదటగా పాఠశాల ఆవరణలో అటవీ శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వనమహొత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ట్రేడ్ ప్రమోషన్ చైర్మెన్ అయిత ప్రకాష్ రెడ్డి తో కలిసి మొక్కలు నాటారు. అనంతరం 650 మంది విద్యార్థిని, విద్యార్థులకు పాఠశాల షూస్, స్పోర్ట్స్ షూస్ లను పంపిణీ చేశారు. ఖేల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ
ప్రభుత్వం విద్యా వ్యవస్థను మెరుగు పరిచేందుకు పెద్ద ఎత్తున కృషి చేస్తుందని తెలిపారు. స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ కు ప్రాతినిధ్యం వహిస్తూ గ్రామీణ స్థాయి నుండి పాఠశాలలను బలోపేతం చేసేందుకు అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం ద్వారా మౌలిక సదుపాయాలు కల్పించారని, ప్రతి నియోజక వర్గానికి మోడల్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెస్ లను నిర్మిస్తున్నారని, టీచర్ల కొరత లేకుండా నోటిఫికేషన్ వేసి టీచర్ పోస్టులు భర్తీ చేశారని తెలిపారు. విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్ లు , పుస్తకాలు అందిస్తూ నూతన డైట్ మెనూ ను తీసుకు వచ్చి నాణ్యమైన ఆహారం అందిస్తున్నామని అన్నారు. ఇప్పటికే నియోజక వర్గం లోని పాఠశాలకు డ్యూయల్ డెస్క్ లను పంపిణీ చేశామని తెలిపారు.
మహదేవ్ పూర్ ప్రభుత్వ పాఠశాలకు మంచి చరిత్ర కలిగి ఉందని ఈ పాఠశాల ఒక పైలెట్ ప్రాజెక్ట్ గా తీసుకుని సి.ఎస్.ఆర్ నిధులు సుమారు 15 కోట్లతో అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందని త్వరలోనే శంకుస్థాపన చేస్తామని అన్నారు. మహదేవ్ పూర్ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ విద్యార్థులను సొంత పిల్లలుగా భావించి మెరుగైన విద్యను అందిస్తున్నారని అభినందించారు. ఇప్పటికే ప్రైవేట్ పాఠశాల నుండి సుమారు 245 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరడం గొప్ప విషయం అని హర్షం వ్యక్తం చేశారు.
విద్యార్థులు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని గమనించాలని రాబోయే రోజుల్లో గొప్ప స్థాయిలో ఎదిగి ప్రభుత్వానికి,గ్రామానికి తల్లి దండ్రులకు మంచి పేరు తేవాలని మంత్రి కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ విద్యార్థులు చాలా చురుకుగా విద్యను అభ్యసిస్తున్నారని ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని విద్యార్థుల సౌకర్యార్ధం అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. అంతేకాకుండా బాలికల కోసం మొట్టమొదటి సారిగా మహా దేవ్ పూర్ పాఠశాలలో సానిటరీ నాప్కిన్ వెండింగ్ మిషన్ ను ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. విద్యార్థులు చక్కగా చదువుకొని గొప్ప స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మాయాంక్ సింగ్,అదనపు కలెక్టర్ విజయ లక్ష్మీ,విద్యాశాఖ అధికారి రాజేందర్, గివ్ ఫౌండేషన్ ప్రతినిధులు అరుణ్,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను బిఆర్ఎస్ నాయకుల పరామర్శ





**రాయపర్తి/జూలై14(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని గట్టికల్ గ్రామానికి చెందిన ఇల్లందుల మైసమ్మ,ఊకల్ గ్రామానికి చెందిన పాల సోమయ్య,పోలెపాక ఎల్లయ్య లు ఇటీవల అనరోగ్యాలతో మరణించగా సోమవారం బాధిత కుటుంబాలను బిఆర్ఎస్ నాయకులు పరామర్శించి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మెన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాలు అందించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ రామచంద్ర రెడ్డి,మాజీ సర్పంచ్ చిన్నల వనజ,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూసం మధు, ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి, బద్దం వేణుగోపాల్ రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధులు గజవెల్లి ప్రసాద్,యూసుఫ్,సంకినేని ఎల్లస్వామి, చందు రామ్, ఉబ్బని సింహాద్రి, పెద్దగోని జీవన్, డికొండ సంతోష్,కుందూరు యాదగిరి రెడ్డి, బొడ్డు రంగయ్య, ఎర్పుల సుధాకర్, పాము మనోహర్, సదా శ్రీనివాస్, కృష్ణమూర్తి, బైరు యాకయ్య, నరేష్, పోలేపక బిక్షపతి, దేవేందర్, గౌని అఖిల్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## నానో యూరియాపై అవగాహన



**పర్వతగిరి/జూలై14( జర్నలిస్ట్ వార్త):** ఏరువాక సాగుబడి అనే కార్యక్రమంలో భాగంగా వడ్లకొండ రైతు వేదికలో సోమవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ అధిక యూరియా వాడటం వల్ల కలిగే దుష్ప్రభావాలు, నత్రజని సంబంధిత నానో యూరియా ప్లస్ వాడటం వల్ల కలిగే లాభాలను వివరించడం జరిగింది. వడ్లకొండ రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ఫెసిలిటీ ద్వారా అధిక యూరియా వేయటం వల్ల రైతు మిత్రులైన వానపాములు చనిపోవటము దానివల్ల జరిగే నష్టాన్ని వీడియో ద్వారా చూపించడం జరిగింది. తర్వాత డ్రోన్ ద్వారా నానో యూరియా ప్లస్ నానో డీఏపీని స్ప్రే చేయడము ఒక నమూనా చేసి రైతులకు వివరించడం జరిగింది. ఇఫ్కో కంపెనీ ప్రతినిధి ఇమ్రాన్ మాట్లాడుతూ నానో యూరియా ప్లస్ ఎంత మోతాదులో వాడాలి, ఏ మందులతో కలుపుకోవచ్చు దానివల్ల కలిగే లాభాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీకాంత్, రాజేష్ లు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా సంతాప సభ హాజరైన టిడిపి శ్రేణులు



**ఖమ్మంబ్యూరో/జూలై14(జర్నలిస్ట్ వార్త):** ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు సానబోయిన శ్రీనివాస్ గౌడ్ సంస్మరణ సభ పాలేరు ఇంచార్జ్ కొండబాల కరుణాకర్ అధ్యక్షతన సోమవారం జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిటిడి బోర్డ్ సభ్యులు నన్నూరి నర్సిరెడ్డి పాల్గొని ప్రసంగించి ఘననివాళ్ళులు అర్పించారు, ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి కూరపాటి వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు కాపా క్రిష్ణమోహన్, ఐ టిడిపి హరిక్రిష్ణ, హాజరై సానబోయిన శ్రీనివాస్ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అతిథులు జిల్లా నేతలు మాట్లాడుతూ శ్రీనివాస్ గౌడ్ ఆది నుంచి పార్టీని అంటిపెట్టుకొని రూరల్ మండలంలో తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడిగా తిరుగులేని సేవలందించారని అంతేకాక తెలంగాణ రాష్ట్ర కమిటీ లో పనిచేశారని నిత్యం ప్రజలలో ఉంటూ పార్టీని బలోపేతం చేయడంలో తనదైన కృషి చేశారని వారి గురించి టీడీపీ నేతలు కొనియాడారు, ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల అధ్యక్షుడు మందపల్లి కోటి, పలసం వెంకటేశ్వర్లు, కోపుల్ల నాగేశ్వరావు, ఆర్వెట్ల కొండల్ రావు, నల్లమాస మల్లయ్య , నామ ప్రసాద్, నరాటి బాలక్రిష్ణ, కొలిశెట్టి భిక్షం, మల్లెంపాటి అప్పారావు , కేతినేని హరీష్ గడిపూడి వెంకటేశ్వర్లు, గుత్త సీతయ్య, పాలడుగు క్రిష్ణప్రసాద్ , చంద్ర రవి, నాగార్జున శ్రీనివాస్. నల్లమోతు సత్యనారాయణ, నల్లమల రంజిత్, గడిపల్లి మురళి తాడిశెట్టి స్వాతి , మందపల్లి రజని , మంగమ్మ , కామా అనిత తదితరులు పాల్గొన్నారు.

## గుండెనొప్పితో విద్యార్థి మృతి

హనమకొండ,**జులై 14, జర్నలిస్ట్ జర్నీ న్యూస్:** హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం కరుణాపురంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల కళాశాలలో విషాదం చోటు చేసుకుంది. గుండె నొప్పితో ఇంటర్ సెకండియర్ విద్యార్థి మృతి చెందాడు. ఇంటర్ ఎంపీసీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న బత్తిని మనితేజ (17) గుండె నొప్పితో మృత్యుఒడికి చేరుకున్నాడు. మణితేజ స్వగ్రామం శాయంపేట మండలం ప్రగతి సింగారంగా తెలిసింది.

## మతపరమైన రిజర్వేషన్లకు వ్యతిరేకం: బిజెపి



నల్లగొండ,**జూలై14(జర్నలిస్ట్ వార్త):** మతపరమైన రిజర్వేషన్లకు వ్యతిరేకం అని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు స్పష్టం చేశారు. బిసి రిజర్వేషన్లలో ముస్లింలనుచేర్చడాన్ని అంగీకరించబోమన్నారు. భారత్‌లోనే కాకుండా ఉమ్మడి నల్గొండ జిల్లాలో కుటుంబ పాలన నడుస్తోందని రామచందర్ రావు ఆరోపించారు. కుటుంబ పాలనను పారదోలి మోదీ డబుల్ ఇంజిన్ సర్కార్ వస్తున్నదని ధీమా వ్యక్తం చేశారు. మొదట యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్ వెళ్లారు. అనంతరం ఉమ్మడి నల్గొండ జిల్లాలో పర్యటించారు. బీసీల 42 శాతం రిజర్వేషన్లకు తను వ్యతిరేకం కాదని, మత పరమైన రిజర్వేషన్లకు మాత్రమే వ్యతిరేకమని రామచందర్ రావు అన్నారు.

# ఎస్సారెస్పీ కెనాల్ కట్టను రక్షించేది ఎవరు?

**-కనుమరుగవుతున్న కెనాల్ కట్ట. -పట్టించుకోని అధికారులు**
**- సేఫ్టీ వాల్ ను తొలగించి సాగు భూములుగా మారుస్తున్న వైనం.**




కెనాల్ సేఫ్టీ వాల్ ను తొలగించి సాగు భూములుగా మార్చిన దృశ్యం

**రాయపర్తి/జులై14(జర్నలిస్ట్ వార్త):** రాయపర్తి మండలంలో ఎస్సారెస్పీ కెనాల్ కట్టలు కనుమరుగవుతున్నాయి. కెనాల్ సేఫ్టీ వాల్ మట్టి నీ కొందరు అక్రమార్కులు పగలు రాత్రి తేడాలేకుండా అక్రమంగా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. మండల కేంద్రం మీదుగా ఉన్న ఎస్సారెస్పీ స్టేజ్ 2 ప్రధాన కాలువకు ఉన్న సేఫ్టీ వాల్స్ (మొరం గడ్డలు) కనుమరుగవుతున్నాయి. మట్టి వ్యాపారులు అక్రమంగా తరలిస్తూ లక్షలు గడిస్తున్నారు. ఇదే అదునుగా భావించిన కొందరు సేఫ్టీ వాల్ (మొరం గడ్డ)లను తొలగించి సాగు భూములుగా మార్చుకుంటున్నారు. రాజుల సొమ్ము రాళ్ల పాలు అన్నచందంగా అధికారులు ప్రవర్తిస్తున్నారు. గతంలో కెనాల్ కాలువ పోయినటువంటి రైతుల భూములకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించింది. అయినప్పటికీ ఎవ్వరూ పట్టించుకోరనే ఆలోచనలతో కొంత మంది సేఫ్టీ వాల్ ను తొలగించి సాగు భూములుగా మార్చుకుంటున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు తమ కేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారని, కెనాల్ కట్టను రక్షించే వారు కరువయ్యారని ప్రజలు అనుకుంటున్నారు. ఎప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కెనాల్ కట్టను తొలగించి పంటపొలాలు గా మార్చుకుంటున్న అక్రమార్కులపై చర్యలు తీసుకొని ఆక్రమణకు గురైన భూములను స్వాధీనం చేసుకొని ఎస్సారెస్పీ కెనాల్ కాపాడాలని కోరుకుంటున్నారు.

# బడి బస్సుల్లో ఫిట్నెస్ భయం




**సత్తుపల్లి/జూలై14(జర్నలిస్ట్ వార్త):** పాఠశాలలు ప్రారంభించి నెల రోజులు కావస్తున్నా ఫిట్నెస్ లేని బస్సులను గుర్తించడంపై అధికారులు దృష్టి సారించడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇటీవల కల్లూరులో ఓ బడి బస్సు అదుపుతప్పి రహదారి పక్కకు వెళ్ళింది. దీంతో బడి బస్సులు ఫిట్నెస్ పై పేరెంట్స్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి బడి బస్సుల ఫిట్నెస్ పరిశీలించాలని కోరుతున్నారు. అంతే కాకుండా బడి బస్సులు నడిపే వారి వయసు కూడా పరిగణన లోకి తీసుకోవాల్సింది కోరుచున్నారు. అన్ని బస్ లు కూడా రహదారి భద్రతా నిబంధనల ప్రకారం ఉండేలా చూసుకోవాలి అని తల్లి దండ్రులు కోరుచున్నారు.

**ప్రజావాణిలో ప్రజలు అందచేసిన దరఖాస్తులు పరిష్కారానికి**

# అధికారులు చర్యలు తీసుకోవాలి

**-రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్**



**భూపాలపల్లి/జూలై14(జర్నలిస్ట్ వార్త):** సమస్య పరిష్కారం కోరుతూ ప్రజావాణిలో ప్రజలు అందచేసిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులు, సమస్యల దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం 58 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న అన్ని ప్రజావాణి దరఖాస్తులతో పాటు ప్రజాభవన్ హైదరాబాద్ నుండి వచ్చిన దరఖాస్తులు పరిష్కరించి, పరిష్కార నివేదికలు అందచేయాలని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ రవి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ చరిత్రాత్మకం

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**

నల్లగొండ,**జూలై14(జర్నలిస్ట్ వార్త):** :బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రేషన్ ద్వారా ఇచ్చిన దొడ్డు బియ్యం 80 శాతం వృథా అయ్యేవని మంత్రి ఉత్తమ్ కుమారర్ రెడ్డి అన్నారు. దొడ్డు బియ్యం కోళ్ల ఫారాలకు, బీర్ల కంపెనీలకు వెళ్లేవని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యం పథకం తీసుకొచ్చిందనీ.. ఇది చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. సోమవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండలం తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణీ కోసం ఏర్పాటు- చేసిన భారీ బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రజలకు ఇవాళ పండుగ రోజు అని ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ఉగాది నుంచి దొడ్డు బియ్యానికి బదులు సన్నబియ్యం ఇస్తున్నామని తెలిపారు. గత సర్కార్ దొడ్డు బియ్యం కూడా నాణ్యంగా ఇవ్వలేదని విమర్శించారు. రేషన్ పంపిణీలో అక్రమాలకు చెక్ పెట్టామని తెలిపారు మంత్రి ఉత్తమ్. కాంగ్రెస్ ప్రభుత్వం 10 లక్షల మందికి సన్నబియ్యం ఇస్తోందని చెప్పారు. కాళేశ్వరం కట్టింది.. కూలింది బీఆర్ఎస్ హయాంలోనేనని మంత్రి ఉత్తమ్ అన్నారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలు నిరుపయోగంగా ఉన్నాయని చెప్పారు.

---------

# తెలంగాణ యూరియా మళ్లింపు

**కేంద్రంపై మండిపడ్డ ఎంపి వంశీకృష్ణ**



పెద్దపల్లి,**జూలై14(జర్నలిస్ట్ వార్త):** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి తెలంగాణపై ప్రేమ లేదని పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ అన్నారు. సోమవారం ఎంపీ వంశీ రామగుండం ఎరువుల కర్మాగారాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ రైతాంగానికి ఎరువులను అందించేందుకు కర్మాగారాన్ని తిరిగి ప్రారంభించామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు రావాల్సిన 60 శాతం యూరియా కోటాను 30 శాతానికి తగ్గించడం అన్యాయమన్నారు. తెలంగాణలో ఉత్పత్తి అవుతున్న యూరియాను స్థానిక రైతాంగానికి ఇవ్వకుండా ఇతర రాష్ట్రాలకు తరలించడం సరైన విధానం కాదని దుయ్యబట్టారు. తెలంగాణకి ఇచ్చే కోటాను కేంద్రం ఇతర బీజేపీ పాలిత రాష్ట్రాలకు తరలిస్తూ తెలంగాణకు అన్యాయం చేస్తోందని ఫైర్ అయ్యారు. తెలంగాణ కేంద్రానికి రూపాయి ఇస్తుంటే.. కేంద్రం తిరిగి 30 పైసలు మాత్రమే మనకి ఇస్తోందన్నారు. తెలంగాణపై అన్ని రంగాల్లో కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపిస్తోందని విమర్శించారు. బీజేపీ పాలిత రాష్ట్రాలకే కేంద్ర ప్రభుత్వం ఎక్కువ ప్రియారిటీ- ఇస్తోందని.. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను రానున్న రోజుల్లో ఎక్కడికక్కడ ఎండగడతామని హెచ్చరించారు. తెలంగాణలో యూరియా కొరతపై కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకువెళ్తానని.. తెలంగాణ రైతాంగానికి న్యాయం జరిగేలా కేంద్రంపై ఒత్తిడి తెస్తామన్నారు.

# అధికారమే లక్ష్యంగా ముందుకు సాగాలి

**సన్మాన సభలో కార్యకర్తలకు రామచంద్రరావు సూచన**



నల్లగొండ,**జూలై14(జర్నలిస్ట్ వార్త):** తెలంగాణలో భాజపా ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కార్యకర్తలు విజయ సంకల్పం తీసుకోవాలని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో కలసి పనిచేయాలన్నారు. బిజెపి చేస్తున్న మంచి పనులను ప్రజల్లోకి తీసుకుని వెళ్లాలని అన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లా పర్యటనలో భాగంగా చౌటు-ప్పల్‌కు వచ్చిన ఆయనకు పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికాయి. అనంతరం నిర్వహించిన సన్మాన సభలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని విమర్శించారు. రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల కాక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్‌ను ఎందుకు ఎన్నుకున్నామని ప్రజలు బాధపడుతున్నారని చెప్పారు. భాజపా ప్రభుత్వం మాత్రమే తెలంగాణలో స్వర్ణయుగం తెస్తుంది. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో మాత్రమే తెలంగాణ అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుంది. గత భారాస ప్రభుత్వం అవినీతిమయమైంది. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజల్ని ఇబ్బందులు పెడుతోంది. తెలంగాణ ప్రజలు ఈ రెండు పార్టీలకు ప్రత్యామ్నాయంగా భాజపా వైపు చూస్తున్నారని రామచందర్‌రావు అన్నారు.



# అభివృద్దే లక్ష్యం గా ముందుకు పోవాలి

**- ఎమ్మెల్యే జీఎస్సార్**



**గణపురం/జులై14(జర్నలిస్ట్ వార్త):** అభివృద్దే లక్ష్యం గా ముందుకు పోవాలని ఎమ్మెల్యే జీఎస్సార్ అన్నారు. సోమవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు నియోజకవర్గంలోని గణపురం మండలంలో పర్యటించారు. రూ.52 లక్షలతో వివిధ గ్రామాలల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ముందుగా ధర్మారావుపేట గ్రామంలో ఎమ్మెల్యే యంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.10 లక్షలతో గ్రామంలోని శివాలయం ప్రహరీ గోడ నిర్మాణ పనులు పూర్తి చేయగా, ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం బసవరాజుపల్లి గ్రామంలో యంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.20 లక్షలతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులు, రూ.12 లక్షలతో నూతన అంగన్వాడి భవన నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. అగ్రామంలో, గొల్లపల్లి గ్రామంలో రూ.10 లక్షలతో పంచాయతీరాజ్ రోడ్డు నుండి పోచమ్మ ఆలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గంలో అన్ని గ్రామాల సమగ్రాభివృద్దే తన ధ్యేయమని ఎమ్మెల్యే అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేసి, రాష్ట్రంలోనే భూపాలపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమాలల్లో ఎమ్మెల్యే వెంట పలువురు అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి



**పర్వతగిరి/జూలై14( జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రం లో సోమవారం ఉదయం 10 గంటల ప్రాంతం లో కౌలు రైతు అయిన రంగు కుమారస్వామి తను కౌలుకు తీసుకున్న పొలం లో నాటు వేసే సమయం లో తను గొర్రు తోలుతుండగా ప్రమాదవశాత్తు విధ్యుత్ షాక్ తో ఎద్దు మృతి చెందింది. ఎద్దు విలువ సుమారు రూ.70 వేలు ఉంటుందని, ప్రభుత్వపరంగా తనను ఆదుకోవాలని రైతు కోరాడు.